RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 33 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26 శనివారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రేపటి చలో వరంగల్ సభను విజయవంతం చేద్దాం

- మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి పిలుపు



కందుకూరు,ఏప్రిల్ 25 (నగరనిజం) :ఈ నెల 27న తలపెట్టిన వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ,నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం కందుకూరు,సరూర్నగర్ మండలాలతో పాటు తుక్కుగూడ, బడంగ్పేట్ మున్సిపాలిటీ,కార్పొరేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే ప్రజలు విసుకు చెంది వేసారి పోతున్నారని ఆయన అన్నారు.కేసీఆర్ తలపెట్టబోయే రజతోత్సవ ఎప్పుడెప్పుడా జరుగుతుందని ప్రజలు,రైతులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.తిరిగి కేసీఆర్ పాలన మాత్రమే కొనసాగితేనే తాము కష్టాల నుండి బయట పడతామని ప్రజలు,రైతులు బహిరంగంగా తెలుపుతున్నారని ఆయన తెలిపారు.

## సజావుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల రీసర్వే



కందుకూరు,ఏప్రిల్ 25 (నగర నిజం) :కందుకూరు మండల పరిధిలోని కొత్తూరు, కొత్తగూడ,కందుకూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను సర్వే అధికారి ఇరిగేషన్ ఏఈ ఎంకే.హబీబ్ ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి సర్వే పనులు వేగవంతం చేశారు.ప్రతి ఇంటికి వెళ్లి ఇల్లు ఉన్నదా,ఇంటి పైకప్పు ఎలా ఉంది, రేకులున్నాయా, ఆర్సీసీ, పెంకుటిల్లుల్లా, ఇంటి స్థలం ఉన్నదా లేదా అనే పూర్తి వివరాలు తెలుసుకొని ఈసర్వేను జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తున్నారు.ఇల్లు మంజూరు అయిన వెంటనే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారని అధికారి లబ్ధిదారులకు తెలియజేశారు.మంజూరు పత్రాలు అందుకున్న పిదప తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం సూచించినట్టుగా నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ప్రభుత్వం సూచించిన విధంగా ఇల్లు నిర్మాణం లేకుంటే అట్టి ఇండ్లకు డబ్బులు రావని లబ్ధిదారులకు తెలియజేశారు.ఈసర్వేలో భాగంగా కొత్తగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌడపు శేఖర్ గౌడ్,ఎండి ఖదీర్,పసులకాడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడలో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేలో లబ్దిదారుల నుండి వివరాలు సేకరిస్తున్న అధికారులు

- గిరిజన సమస్యలపై రాజీలేని పోరాటం
- తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్





జవహర్ నగర్ నగర నిజం న్యూస్ ఏప్రిల్ 25: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా మహాసభలు కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గిరిప్రసాద్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో వద్యా స్వరూప నాయక్, శ్యామల లత అధ్యక్షతన నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ సిపిఐ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, DHPS జిల్లా నాయకులు మహేష్, NFIW కుదాసు జయమ్మ, ఏఐటీయుసీ ఎల్లయ్య, కొండా సత్యం లు పాల్గొన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై తెలంగాణ గిరిజన సమాఖ్య అలుపెరుగని పోరాటం నిర్వహిస్తూ గిరిజన సంక్షేమంపై కృషి చేస్తుందని పేర్కొన్నారు... తెలంగాణ గిరిజన సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించామని గిరిజన హక్కులన్ని అన్ని కూడా గిరిజన పోరాటాల ఫలితమేనని రాజీలేని పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అని తెలిపారు... అనంతరం మేడ్చల్ జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య నూతన కౌన్సిల్ 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... జిల్లా ప్రధాన కార్యదర్శిగా వద్య స్వరూప నాయక్, అధ్యక్షులుగా శ్యామల లత ఉపాధ్యక్షులుగా దేవరాయ బాలరాజు ,మూడావత్ అంజి, దాసరి వేణు , కుతాడి లక్ష్మి సహాయ కార్యదర్శిలుగా రాజు నాయక్, నవనీత, అరుణకుమారి, ఇస్లావత్ విశ్వనాథ్ కోశాధికారిగా కురకుల అశ్విని కార్యవర్గం మరియు కౌన్సిల్ సభ్యులుగా సిద్ధు ,రాణి ,జ్యోతి, శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్ బానోత్ సునీత, నీలిమ, అంజమ్మ, మూడావత్ కమలమ్మ తో 21 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాష్ట్రస్థాయి వీరశైవ లింగాయత్ క్రికెట్ టోర్నమెంట్

- 2వ మ్యాచ్ లో విజయం సాధించిన పాలమూరు వీరశైవ రైడర్స్



ఏప్రిల్ 25,మహబూబ్ నగర్ (నగరనిజం ప్రతినిధి) : రాష్ట్రస్థాయి వీరశైవ లింగాయత్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో శుక్రవారం 2 వ మ్యాచ్ లో విజయం సాధించిన పాలమూరు వీరశైవ రైడర్స్.రాష్ట్ర వీరశైవ లింగాయత్,లింగబలిజ సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైదారాబాద్ లో నిర్వహిస్తున రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాలమూరు జిల్లా నుండి పాలమూరు వీరశైవ రైడర్స్ శుక్రవారం జరిగిన 2వ మ్యాచ్ కడ్తాల్ ఈగల్స్ మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసి 8 ఓవర్లో 40 పరుగులు మాత్రమే సాధించడం జరిగినది.కడ్తాల్ ఈగల్స్ పై 3.3 బాల్స్ లో 41 పరుగులు చేధించి విజయం సాధించడం జరిగినది. జిల్లా వీరశైవ కులస్థుల క్రీడా స్ఫూర్తితో రాష్ట్రంలో జిల్లా కీర్తిని పెంపొందించే ప్రయత్నంలో బాగంగా లింగాయత్ జంగమ,లింగబలిజ రెండు సంఘాలు కలిసి ఒక టీంగా ఏర్పడి టోర్నమెంట్ లో ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కెప్టన్ జిల్లా వీరశైవ అర్చక సంఘం అధ్యక్షుడు కన్మనూర్ యం.సురేష్ శాస్త్రీ,వైస్ కెప్టెన్ పరమేశ్వర్ స్వామి,ఇతర టీం సభ్యులు పాలొన్నారు.ఈ మ్యాచ్ విజయం సాధించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ చెన్మిల్ల మనీష్ కుమార్ 8 బంతుల్లో 25 రన్స్ చేశారు.ఈ రన్స్ లో 6 ఫోర్స్ కొట్టి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ హెూప్ ఫౌండర్ కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది.ఈ విజయం పాలమూరు జిల్లా వీరశైవులకు అంకితం చేయడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



- మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి

మహేశ్వరం ఎప్రిల్ 25, (నగరనిజం) :నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తుక్కుగూడ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా సర్దార్ నగర్ తుక్కుగూడ విల్లాస్ తుక్కుగూడ వెంచర్ల తో పాటు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరయం ఏర్పడుతుందన్నారు కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రదాడికి నిరసనగా దేవరకద్ర, కౌకుంట్ల మండల కేంద్రలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు





ఏప్రిల్ 25,మహబూబ్ నగర్(నగరనిజం ప్రతినిధి) : పహాల్గం ఉగ్ర దాడికి నిరసనగా దేవరకద్ర , కౌకుంట్ల మండల కేంద్రంలోని మజీద్ లలో శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలో ధరించి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ పర్యటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు అమాయకులైన ప్రయాణికులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు మృతుల ఆత్మ శాంతి కలగాలని మౌనం పాటించారు. యావత్ భారత వాణి ఇలాంటి ఘటనలను ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెంటనే సైనిక చర్యలను చేపట్టి ఇలాంటి చర్యలు పునరుద్ధం కాకుండా కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత

- 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం
- రైతుల భూములను కొల్లగొట్టిందుకే బిఆర్ఎస్ సర్కార్ ధరణి పోర్టల్ తీసుకొచ్చింది-దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి







ఏప్రిల్ 25,మహబూబ్ నగర్(నగరనిజం ప్రతినిధి)దేవరకద్ర మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందని,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టమని అన్నారు,ఇకపై గ్రామాల్లో భూ పంచాయితీలు,వివాదాలు ఉండవని అన్నారు.భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం, పోర్టల్ తెచ్చామ

## నగర నిజం ఏపెక్ట్..

- వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..



చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 25(నగర నిజం ): చౌడాపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాల జడే లేదనే శీర్షిక నగర నిజం దినపత్రికలో ప్రచురితం కావడంతో ఇట్టి విషయం పై అధికారులు స్పందించి శుక్రవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందే ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు . శుక్రవారం చౌడాపూర్ మండలంలోని చౌడాపూర్,మరికల్,మల్కాపూర్,కొత్తపల్లి,గ్రామాలలోఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిచారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ...రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు త్రాగు నీరు,నీడ వసతులు కల్పించాలి అన్నారు.రైతులు దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని అన్నారు.రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మీ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి అని అన్నారు.ప్రభుత్వం సన్నారకం వడ్ల పైన క్వింటాల్ కి రూ.2320 తో పాటు అదనంగా క్వింటాల్ కి రూ.500 బొనస్ కూడా చెల్లిస్తుంది అన్నారు.దీనిని రైతు సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,మాజీ సర్పంచ్ శేఖర్,నర్సింహా రెడ్డి,సత్య కుమార్,రాజేందర్ రెడ్డి,వెంకటయ్య,మన్యం,శ్రీను,రఘు,బలరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం
26 శనివారం,ఏప్రిల్,2025

# ఆరెంపుల.సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం, ఏప్రిల్,25,(నగరనిజం) : ఎదులాపురం మున్సిపాలిటీ, కార్తికేయ టౌన్షిప్ నందు ఖమ్మం జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శి ఆరెంపుల.సతీష్ ఇటీవల ఖమ్మం రూరల్ మండల చింతపల్లి దగ్గర యాక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు నారపొంగు కోటేశ్వరరావు టేకుమట్ల.శ్రీనివాస్ ఆంజనేయులు సిద్దువేణు వినయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ అంబాసిడర్. బీఆర్ఎస్‌కు ఇదొక ఎమోషన్.

- 100 అంబాసిడర్ల తో ర్యాలీగా వరంగల్ సభకు.





ఖమ్మం: ఏప్రిల్ 25, ( నగర నిజం ప్రతినిధి):వరంగల్ : అంబాసిడర్ కారు. ఇది చాలామందికి ఒక ఎమోషన్. ఇప్పటి జనరేషన్ కి ఐతే చాలామందికి అలాంటి ఓ కారు ఉందని కూడా తెలియదు. కానీ 1990 వరకు ప్రధానమంత్రి నుంచి ముఖ్యమంత్రి వరకు, వ్యాపారవేత్తల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తిరిగిన కారే అంబాసిడర్.రెండు మూడు దశాబ్దాల పాటు రోడ్డుపై కింగ్ అంబాసిడరే. ఇప్పుడు అంబాసిడర్ కార్ అసలు రోడ్ల పైన కనిపించడం లేదు. ఇదే అంబాసిడర్ కారుకు సంబంధించి ఇంకొక యాంగిల్.తెలంగాణలో రెండుసార్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి సింబల్ కూడా అంబాసిడర్ కారు. ఇక గులాబీ శ్రేణులకు ఈ కారుతో ఉన్న అనుబంధం అంతా ఇంతా కాదు ఎన్నికల ప్రచారంలో ఈ కార్లను అక్కడక్కడ ప్రదర్శించి ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తారు. గతంలో అయితే ప్రతి గులాబీ పార్టీ నేత ఇంట్లో ఒక అంబాసిడర్ కారు ఉండేది. రాను రాను అవి కనుమరుగైపోయాయి. అక్కడక్కడ రోడ్ల పక్కన కనిపిస్తున్న అవి పనిచేయక పక్కన పడేసిన అంబాసిడర్ కార్లు. ఇక బీఆర్ఎస్ 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ సందర్భంగా రవి యాదవ్ అనే యువనేత 100 అంబాసిడర్ కారులను సేకరించాడు. గత రెండు నెలలుగా సేకరించిన అంబాసిడర్ కార్లకు రిపేర్లు చేయించి గులాబీ పెయింట్ వేయించి కేసీఆర్ స్టిక్కర్లు అంటించి సిద్ధం చేశాడు.ఈనెల 27న వరంగల్లో నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభకు ఈ 100 కారులను ర్యాలీగా తీసుకెళ్ళనున్నారు గులాబీ నేతలు. నిజంగా ఈ యువనేత 100 కార్లు సేకరించడం గ్రేట్ అనిపిస్తుంది. అసలు ఎక్కడో కానీ కనిపించని ఈ పాత అంబాసిడర్ కార్లను సేకరించి రిపేరు చేయించి వందల కిలోమీటర్లు నడిచేలా సిద్ధం చేయడం కొంచెం రిస్క్ తో కూడుకున్న పని. వీటిని ఇలాగే మైంటైన్ చేస్తా అంటున్నాడు రవి యాదవ్. వచ్చే ఎన్నికల నాటికి ప్రతి నియోజకవర్గానికి ఒక అంబాసిడర్ కారు పంపిస్తానని కూడా గులాబీ నేతలు చెప్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కొత్త గద్దె, జెండా ఆవిష్కరణ



ఖమ్మం: ఏప్రిల్ 25, ( నగర నిజం ప్రతినిధి):మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రధానఅతిథిగా పాల్గొని, పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం మంగలితండా ఈశ్వర మాదారం రాజపేట బజార్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ దిమ్మె మరియు పార్టీ జెండాని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్, ఏల్కతుర్తిలో జరిగే రజితోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి అవకాశం కల్పించాలి

- కెసిఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేసిన జాజుల



హైదరాబాద్ ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్ ) టి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగాబిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి అవకాశం కల్పిస్తూ ఈనెల 27 న జరిగే వరంగల్ సభలో ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా ఆ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, గౌడ జన హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, కల్లుగీత సంఘాల కన్వీనర్ ఆయిలీ వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య, నాగేష్ , బుర్ర సోమేశ్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# భారత్ - పాక్' యుద్ధం తప్పదా?



- భారత సుదర్శన్, సామాజిక రాజకీయ విశ్లేషకులు

హైదరాబాద్ ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్ ) ప్రస్తుతం భారతదేశం మరియు పాకిస్తాన్ దేశాల మధ్య అనూహ్య పరిణామాలు ఉద్రిక్తతలు తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయి. 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" అనే ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించింది, ఇది పాకిస్తాన్ ఆధారిత లష్కరే తోయిబా అనుబంధంగా భావించబడుతోంది.ఈ హఠాత్ పరిణామాలతో భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించి, వెంటనే పాక్ పై కఠిన చర్యలను తీసుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య మరియు దౌత్య సంబంధాల రద్దు చేసింది. పాకిస్తాన్ పౌరుల వీసాలను రద్దు చేసింది, ప్రధాన భూభాగ సరిహద్దును మూసివేసింది. సింధు జలాల ఒప్పందం నుండి ఉపసంహరణ ప్రకటించింది. పాకిస్తాన్ ప్రతిస్పందనగా భారతీయ విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది, వాణిజ్యాన్ని నిలిపివేసింది. సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది.

**• సైనిక ఉద్రిక్తతలు :**

లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద భారత మరియు పాకిస్తాన్ సైనికులు పరస్పరం కాల్పులు జరిపారు. ఇప్పటివరకు ప్రాణనష్టం నివేదికలు లేవు. ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఇరు దేశాలను సంయమనం పాటించమని కోరుతున్నాయి. అమెరికా, రష్యా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ పరిణామాలను గమనిస్తున్నాయి.

**• యుద్ధం తప్పదా..:**

ప్రస్తుత పరిస్థితులు 2019లో జరిగిన పుల్వామా దాడి తర్వాత ఏర్పడిన ఉద్రిక్తతలను తలపిస్తున్నాయి. అయితే, ఇరు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉండటంతో, ప్రత్యక్ష యుద్ధం తీవ్ర పరిణామాలను కలిగించవచ్చు. అంతర్జాతీయ సమాజం ఇలాంటి పరిణామాలను నివారించేందుకు కృషి చేస్తోంది.ప్రస్తుతం భారతదేశ అమాయక ప్రజలు పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో చనిపోవడంతో యావత్ భారత సమాజం పాక్ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోంది. మెజార్టీ భారత దేశ ప్రజలు పాక్ పై యుద్ధం చేయాలని, దానికి తగిన గుణపాఠాన్ని చెప్పాలని కోరుకుంటున్నారు. దీంతో భారతదేశం మరియు పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అత్యంత తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయి. అయితే, ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి, ఎందుకంటే ఇరు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉండటంతో, అంతర్జాతీయ సమాజం కూడా ఇలాంటి పరిణామాలను నివారించేందుకు కృషి చేస్తోంది. పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు ఇరు దేశాలు సంయమనం పాటించడం అవసరమని భావిస్తున్నాయి. ఈ తరుణంలో భారత ప్రభుత్వం పాక్ ను అంతర్జాతీయ స్థాయిలో మరింత ఏకాకిని చేయాలి. దానికి సహకరించే దేశాలతో వాణిజ్య పరమైన సంబంధాలను తగ్గించుకోవాలి. దౌత్య యుద్ధాన్ని ముమ్మరం చేయాలి. పాక్ ఆర్థిక మూలాల్ని పెకిలించి వేయాలి. తక్కువ ప్రత్యక్ష యుద్ధంతో, ఎక్కువ పరోక్ష యుద్ధాన్ని కొనసాగించాలి. బలమైన ఆర్థిక స్వావలంబనతో 'భారత్' ను శత్రు దుర్భేద్యంగా తీర్చిదిద్దాలి. భారత్ తో పెట్టుకోవాలంటేనే శత్రువులకు వెన్నులో వణుకుపుట్టేలా 'భారతీయుల ఆత్మ గౌరవ పతాక' ను ప్రపంచ యవనికపై ఎగురవేయాలి. జై భారత్!.

# ఓల్డ్ సిటీలో వీసా గడువుదీరిన పాకిస్తానీలు, టూరిస్ట్‌గా వచ్చిన వ్యక్తులను తరిమివేయాలి

- హైదరాబాద్, పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న స్లీపర్ సెల్స్ ను ఏరిపారేయాలి
- వరంగల్ ఉత్సవాల తర్వాత సేనాధిపతి తిరుగుబాటు తప్పదు
- మిషన్ కోసం ప్రారంభిస్తున్నామని చెప్పి.. కమీషన్ల పార్టీగా మిగిలిపోయిన బీఆర్ఎస్ పార్టీ
- నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల కోసమని చెప్పి కేవలం నలుగురికే పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



హైదరాబాద్ ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్ )పహల్గామ్ ఉగ్రోన్మాద సంఘటన దేశాన్ని కుదిపివేసిందని,పర్యాటకులపై పాశవిక పైశాచిక దాడితో.. మరీ మరీ ఎంచుకుని కాల్పులు జరిపినట్లుగా ఆ దాడి స్పష్టంగా కనపడిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ భారతదేశం అంతా ఈ సంఘటనను ఖండిస్తోందని, వివిధ రకాల నిరసనలు తెలియజేస్తూ, భారత్ మరింత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు. హైదరాబాద్ , పాత నగరంలో ఇప్పటికే వీసా గడువులు తీరి ఇంకా నివాసం ఉంటున్న అక్రమ వలసదారులు, బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, టూరిస్ట్ గా వచ్చినటువంటి వ్యక్తులు, వీసా గడువుదీరిన పౌరులు కూడా ఉంటున్నారని సమాచారం పత్రికల్లో వచ్చింది.ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా కొన్ని కఠిన నిర్ణయాలు ప్రకటించినందున ఓల్డ్ సిటీలో ఈ రకంగా ఉంటున్నటువంటి వ్యక్తులను పోలీసు యంత్రాంగం తరిమివేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. అందుకోసం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వవల్సిన అవసరం ఉందని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు. ఎంఐఎం బీఆర్ఎస్ పార్టీతో కొంతకాలం దోస్తానా చేసింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తో కలిసి నడుస్తోంది. దీంతో నిస్సహాయ స్థితిలో పోలీసులు ఉన్నట్లుగా చాలా సందర్భాల్లో కనపడుతోంది.హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ ఉన్నారని అనేక సందర్భాల్లో ఎన్ఐఏ, ఐబీ హెచ్చరికలు జారీచేశాయి. వారికి రకరకాలుగా మద్దతిస్తూ, వారి గొంతుకగా నిలబడుతున్నటువంటి లోక్ సభ సభ్యుడి వ్యవహారాలు కూడా బయటకు వచ్చాయి.తక్షణమే ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్, పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న స్లీపర్ సెల్స్ ను ఏరిపారేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వారి రాజకీయ మైత్రి, అవకాశవాద మైత్రి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేలా ఉండొద్దని తెలియజేస్తున్నాను.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవాలని తహతహలాడుతోంది.సమావేశాలు, సమీక్షలు, స్థల సందర్శనలు చేస్తూ.. ఏదో సాధించామన్నామట్లుగా ఆ ఉత్సవాలు జరుపుకోవాలని ఆలోచిస్తున్నారు.అసలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటున్నారు..?రాజ్యం కొరకు ప్రారంభించిన పార్టీలో యువరాజు, యువరాజు కొడుకే ఉన్నట్లుగా గత పదేళ్ల పాలనలో అందరికీ అర్థమైంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి ఫెయిల్యూర్ అని చూపించుకున్నారు.బీఆర్ఎస్ జాతీయ పార్టీ అని ప్రకటించుకుని, ఆఖరుకు ఫెయిల్యూర్ అని ప్రూవ్ చేసుకున్నారు.రూలింగ్ లో ఉండి, ఆ తర్వాత ఇప్పుడు అపోజిషన్ లో ఉండి.. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు హాజరుకాకుండా ఫెయిలయ్యారు.నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల కోసమని చెప్పుకుని కేవలం పార్టీ నలుగురికే పరిమితమై ఫెయిలయ్యారు.కోటి కుటుంబాల తెలంగాణ అని ప్రారంభించిన ఉద్యమంలో ఒకే కుటుంబం కొరకు ఉన్నామని వ్యవహరించి ఫెయిలైంది ఈ బీఆర్ఎస్ పార్టీ.అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటోంది? యువరాజుకు పట్టం కట్టాలనా..? లేక యువరాణికి పట్టం కట్టాలనా..?ప్రతి కుంభకోణంలో బీఆర్ఎస్ పాత్రే ఉన్నది. విచారణ ఎదుర్కొంటోంది.. ఆరోపణలు ఎదుర్కొంటోంది బీఆర్ఎస్ పార్టీయే. అన్ని కోణాల్లో అన్ని రంగాల్లో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ... ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కూడా ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణను అన్ని రంగాల్లో పునర్నిర్మిస్తామని పదేపదే మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు.. కేవలం కుటుంబ నిర్మాణమే జరుపుకున్నారు.నీళ్లు, నిధులు, నియామకాల్లో కోటాలో ఫెయిల్.. వాటాలో ఫెయిల్.. భర్తీలో ఫెయిల్ గా మిగిలారు. అందరికోసమని చెప్పుకున్నవాళ్లు.. పార్టీని కొందరికే పరిమితం చేశారు. యువరాణి, యువరాజు అయితే.. అనేక కుంభకోణాల్లో కూరుకుపోయారు.ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ జరుపుకోవాలనుకుంటున్న ఉత్సవాల తర్వాత సేనాధిపతి తిరుగుబాటు తప్పదు.మిషన్ కోసం ప్రారంభిస్తున్నామని చెప్పి.. కమీషన్ల పార్టీగా బీఆర్ఎస్ మిగిలిపోయింది. జాతీయ పార్టీ అని చెప్పుకున్న బీఆర్ఎస్ పార్టీ.. ప్రాంతీయ పార్టీగా ఫెయిలైంది. జాతీయ పార్టీగానూ ఫెయిలైంది.అన్ని నిర్ణయాలు, ఆలోచనల్లో ఘోరంగా ఫెయిలైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఉత్సవాలు జరుపుకునే అవకాశం, అర్హత లేదు.టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చారు. ఇక బీఆర్ఎస్ కు కేసీఆరే వీఆర్ఎస్ ఇస్తే మంచిది.

# కొత్తపల్లి గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు



చౌడాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 25 :(నగర నిజం ) చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవత శ్రీ.శ్రీ.శ్రీ.రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. అనంతరం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మేకపోతులు, కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.తమను సల్లంగా చూడు తల్లీ.. అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యువతలు,చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివసేన పార్టీ ఆద్వర్యంలో పాకిస్తాన్ జండా దగ్ధం

- పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించండి..శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాత రాజు వెంకటేష్



హైదరాబాద్ ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్ ) మూడు రోజుల క్రితం పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని శివసేన ఉద్ధవ్ బాల సాహెబ్ థాక్రే తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం శివసేన ఉద్ధవ్ బాల సాహెబ్ థాక్రే పార్టీ తెలంగాణ రాష్ట్రం తరుపున కాచిగూడ చౌరస్తా లోపాకిస్తాన్ జాతీయ జండాను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బాత రాజు వెంకటేష్ మాట్లాడుతూ పాకిస్తాన్ చేసిన ఉగ్రదాడిని. శివసేన తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత దేశం పాకిస్తాన్ పై యుద్ధం చేసి పాకిస్తాన్ అక్రమించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర ప్రధన కార్యదర్శిలు ఏ సుదర్శన్. పూస శ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాదు శివసేన అధ్యక్షులు గౌట్ గణేష్ ఉపాధ్యక్షులు వంశీదర్ అదికార ప్రతినిధి మహేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి వికాస్ సింగ్ ఠాకూర్ శ్రీనివాస్ రెడ్డి . విద్యార్థి సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసుల ముమ్మర తనిఖీలు

- ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం
- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో శుక్రవారం నాడు పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, జిల్లా బీడీ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు తాండూర్ మరియు పరిగి పట్టణాలలో విస్తృత తనిఖీలు చేపట్టాయి.ఈ తనిఖీల సందర్భంగా, ప్రజలు అధికంగా ఉండే రద్దీ ప్రాంతాలు, తాండూర్ మరియు పరిగి బస్ స్టాండ్‌లు, అలాగే తాండూర్ రైల్వే స్టేషన్ పరిసరాలలో ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగింది. అవాంఛనీయ వస్తువులు, అనుమానాస్పద పదార్థాలు మరియు నార్కోటిక్స్ (మాదకద్రవ్యాలు) వంటి వాటిని గుర్తించేందుకు ఈ తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే, అనుమానాస్పద వస్తువులు మరియు నార్కోటిక్స్ రవాణాను అరికట్టేందుకు ఈ ప్రత్యేక తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలలో ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించగలం అని ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో బీడీ టీమ్ మరియు బాంబ్ స్క్వాడ్ సిబ్బంది అత్యాధునిక పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

# కలెక్టర్ వరకు కంప్లైంట్‌లు

- ఆర్డీవో నుంచి ఆదేశాలు అంత చిక్కని అక్రమలు
- రెవెన్యూ ఇన్స్పెక్టర్లపై దాడులు.
- ఇకపై సహించేది లేదు
- కాప్రా తాసిల్దార్ సచరిత









నగర నిజం న్యూస్ ఏప్రిల్ 25 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ ఎత్తున కూల్చివేతలు నేను ఇంత కఠిన చర్యలు తీసుకున్న మా రెవిన్యూ ఇన్స్పెక్టర్లపై దాడులు జరుగుతూనే ఉన్నాయి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక నిగా తాసిల్దార్ జవహర్ నగర్ లో పెరిగిపోతున్న అక్రమ నిర్మానాలని దృష్టిలో పెట్టుకొని భారీ ఎత్తున బందోబస్తు కోరిన కాప్రా ఎమ్మార్వో సుచరిత సర్వే నెంబర్ 804/808/809/ గల ప్రభుత్వ భూమి అని సర్వే ద్వారా గుర్తించి రెవెన్యూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కంచెను నిర్వహించిన భూ కబ్జా కోర్లని అంచనా వేయలేని పరిస్థితి భూ కబ్జాదారులపై మేము ఎంతో కఠిన నిర్ణయాలు తీసుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగింది వారికి ఒక్కొక్కరిని కాకుండా అందరిని పిలిచి బైండోవర్ చేయడం కూడా జరిగింది అయినా మాకు జవహర్ నగర్ లో ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలో అర్థం కాకుండా ఉన్నది పైనుంచి మాకు ఫుల్లు ఒత్తిడి ఉన్నది అయినా ఓతిల్లకు తట్టుకొని రెవిన్యూ ఇన్స్పెక్టర్లని ఇద్దరిని ప్రత్యేక పనులు నియమించి విధులకు రానివ్వకుండా కాపాడుకున్నాము అయినా అక్రమ నిర్మాణాలు అక్రమ భూకబ్జాలు అక్రమ వెంచర్లు ఆగటం లేదు అందుకని మేము ఇంకా కట్టుదిద్దమైన చర్యలు తీసుకోవడం జరిగినది జవహర్ నగర్ పరిధి అంబేద్కర్ నగర్ దోబీ ఘాట్ వికలాంగుల కాలనీలో జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణాలని తొలగించడం జరిగినది ఇకపై మళ్లీ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు తప్పవు అని కాప్రా తాసిల్దార్ హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ముందు పాకిస్తాన్ కుప్పిగంతులు సాగవు

## - బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్-

- త్వరలోనే పాకిస్తాన్ కు గుణపాఠం తప్పదన్న కొండా
- పాక్ ఉగ్రవాదులను తుద ముట్టించాలన్న మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్
- శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి లో కాశ్మీర్ ఘటనను నిరసిస్తూ హిందుత్వవాదుల భారీ నిరసన ప్రదర్శన
- మున్సిపల్ కార్యాలయం నుండి నేషనల్ హైవే మీదుగా హనుమాన్ దేవాలయం వరకు నాయకుల కొవ్వొత్తుల ప్రదర్శన
- పార్టీలకు అతీతంగా క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న నేతలు








రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి):శ్రీరాముడు పంపించిన దూత ప్రధాని నరేంద్ర మోడీ అని... శ్రీరాముడి దూత ముందు పాకిస్తాన్ కుప్పిగతులు సాగవని శంషాబాద్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ పేర్కొన్నారు. కాశ్మీర్ లో అమాయక టూరిస్టులపై మారణకాండ కొనసాగించడం ఉగ్రవాదులకు కేంద్ర ప్రభుత్వం గుణపాఠం చెప్పడం ఖాయమని పరమేష్ గౌడ్ హెచ్చరించారు. మరోవైపు అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులను తుదముట్టించాల్సిన అవసరం ఉందని స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. కాశ్మీర్ లోని పెహల్గావ్ లో పర్యాటకులపై టెర్రరిస్టుల ఘాతుకాన్ని నిరసిస్తూ శుక్రవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి లో హిందుత్వ వాదులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. తొండుపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయం నుండి హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తొండుపల్లి, హనుమాన్ దేవాలయం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కాషాయం జండాలతోపాటు జాతీయ పతాకాన్ని పట్టుకొని నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఆందోళనకారులు.... దారి పొడవునా ఉగ్రవాదులతో పాటు పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీలకు అతీతంగా నిరసన ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు.... పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్... ప్రధాని నరేంద్ర మోడీ శ్రీరాముడు పంపించిన దూత అని ప్రకటించారు.శ్రీరాముడు దూత నరేంద్ర మోడీ ముందు పాకిస్తాన్ కుప్పిగంతులు సాగవని చెప్పారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లో అమాయక టూరిస్టులపై పంజా విసిరి పెద్ద తప్పు చేశారని, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పరమేష్ గౌడ్ హెచ్చరించారు. ఇప్పటికే 140 కోట్ల భారతీయులకు భరోసా కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా యుద్ధం ప్రకటించారని ఆయన గుర్తు చేశారు.భారతీయుల సహనాన్ని పరీక్షిస్తున్న పాకిస్తాన్ కు గుణపాఠం తప్పదు అన్నారు. ఉగ్రవాదులు పర్యాటకులకు పై కాల్పులకు తెగబడ్డ తీరు హిందుత్వంపై పాకిస్తాన్ జరిపిన దాడిగా దేశం మొత్తం భావిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదుల పై కలలో కూడా ఊహించని రీతిలో దెబ్బకు దెబ్బ తీస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారని, త్వరలోనే ఇది నిజం కాబోతోందని కొండా పరమేష్ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. నరేంద్ర మోడీ సారథ్యంలో శ్రీరామరాజ్యం స్థాపన ఖాయమన్నారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమవుతారని పరమేష్ గౌడ్ ప్రకటించారు.

**• ఉగ్రవాదులను మట్టు పెట్టాల్సిందే - పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్**

కాశ్మీర్ లో పర్యాటకులపై మారణ హోమం సృష్టించిన టెర్రరిస్టులను తుదముట్టించాల్సిందేనని తొండుపల్లి మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. భారత సైన్యంతో పోరాడే దమ్ము లేక పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రేరేపిస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు తెగబడ్డ తీరు అత్యంత హేయనీయమన్నారు. ఎందరో అమాయకుల ఉసురు తీసిన పాకిస్తాన్ టెర్రరిస్టులకు త్వరలోనే గుణపాఠం తప్పదని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల దుశ్చర్య నేపథ్యంలో ఇప్పటికే దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు కేంద్రం తీసుకునే చర్యలకు మద్దతు ప్రకటించాయని గుర్తు చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల సురేష్,భారతీయ జనతా పార్టీ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు కొన మొల్ల దేవేందర్, ఆ పార్టీ నేతలు విజయ భాస్కర్ రెడ్డి, కోడూరు సురేందర్, దామోదర్ గౌడ్ అలియాస్ చంటి,స్థానిక నేతలు సుధాకర్ గౌడ్, కొమ్ముగంటి రాజు గౌడ్, శేఖర్, నాగరాజు గౌడ్, పెంటయ్య, కొమ్ముగంటి అశోక్ గౌడ్, రాచమల్ల సురేందర్, సునీల్ గౌడ్, వింజమూరి రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# చేగురు గ్రామంలో సాయిబాబా ఆలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం,





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం తన సొంత ఖర్చులు సాయిబాబా దేవాలయం ముందు చలివేంద్రాని ఏర్పాటు చేసి శుక్రవారం గ్రామస్తుల మరియు మంకాల శ్రీశైలం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంకల మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవకె తన జీవితం అంకితమన్నారు.వేసవికాలం ముగిసే వరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని,ప్రజలందరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలి మంకాల శ్రీశైలం తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ఎం భాస్కర్ గౌడ్, పబ్బే రవితేజ, గుండాల సాములయ్య, మల్లపురం యాదయ్య, మరియు గ్రామస్తులు ఎలికట్టే కృష్ణయ్య,పబ్బె రవి,మంచన్ పల్లి అంజం గౌడ్, పెబ్బె నరేందర్, ఎలికట్టె రాజు,అన్నారం నర్సింహ గౌడ్, పబ్బె సుధాకర్,బుగ్గ శ్రవణ్,గునుగుర్తి రాజశేఖర్, మీసేవ నరసింహ, వడ్డే శ్రీను, మరియు ఉమ్మడి గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి సరైంది కాదు.

## చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి

- చైతన్య యూనివర్సిటీ కళాశాలలో ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించిన విద్యార్థులు, అధ్యాపక బృందం



మొయినాబాద్ ,25(నగరనిజం): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగాచైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ అధ్యాపక బృందం, విద్యార్థులు మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, విద్యార్థులు మృతి చెందిన వారికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్కు వెళ్లిన టూరిస్టులపైన విచక్షణ రహితంగా కాల్పులు చేయడం సరైంది కాదన్నారు. కాల్పుల్లో దాదాపు 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారని వారికి చైతన్య యూనివర్సిటీ తరపున నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అందులో ఇద్దరు విదేశీ పర్యాటకులు కూడా ఉన్నారని గుర్తు చేశారు. ఇలా పర్యాటకులపై మత విద్వేశ దాడులు చేయడం అనాగరికమైన చర్యగా భావించాలని సూచించారు. ఈ దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను అతికఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. తిరిగి ఇటువంటి దాడులు జరగకుండా భారత ప్రభుత్వం పటిష్టమైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ చైర్మన్ సువర్ణదేవి, డైరెక్టర్ సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, రిజిస్ట్రార్ రవీందర్, రాజు, కిష్టఫర్, విష్ణువర్ధన్రెడ్డి, ప్రత్యూష, పవన్కుమార్, రాంబాబురెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు భారీగా తరలివెళదాం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి



మొయినాబాద్,25(నగర నిజం): గ్రామాల్లో ఈ నెల 27న ఉదయానే గులాంబీ జెండాలు ఎగరవేసి వరంగల్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలందరం కలిసి తరలివెళదామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి ఉదయానే గులాబీ జెండాలు ఎగరవేయాలన్నారు. జెండాలు ఎగరవేసిన తదుపరి వరంగల్లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచేది ఎప్పటికి బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా కేసిఆర్యా అని అన్నారు. ఇందుకు వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు తరలిరావాలని కోరారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో అధ్యక్షులతో పాటు నాయకులను కలుపుకోని అందరూ సభకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.


# ఉగ్రవాదులు మూల్యం చెల్లించుకోక తప్పదు

## - మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్-

- కాశ్మీర్ ఘాతుకం పై రాళ్లగూడలో కదం తొక్కిన మహిళా లోకం
- మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన
- రాళ్లగూడ చౌరస్తా వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం










రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ మంచు కొండల్లో నెత్తు పుటెరులు పారించిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు గుణపాఠం తప్పదని శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు. పిరికిపందల్లా దొంగ చాటున పాకిస్తాన్ నుండి కాశ్మీర్ లోకి చొరబడ్డ ఉగ్రవాదులు అమాయక టూరిస్టులను దారుణంగా హత్య చేయడం క్షమించరాని నేరమన్నారు. కాశ్మీర్ లోని పెహల్గావ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను వ్యతిరేకిస్తూ శుక్రవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడలో స్థానిక మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు వంతెన వద్ద నుండి రాళ్లగూడ రోడ్డు మీదుగా దేవాలయం అమ్మవారి వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. కొవ్వొత్తులు కాగడాలు పట్టుకొని పాకిస్తాన్ తో పాటు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొవ్వొత్తుల ప్రదర్శన, నిరసన ర్యాలీకి మహిళలు భారీగా తరలివచ్చారు. బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తో కలిసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కదం తొక్కిన మహిళా లోకం.... టెర్రరిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాళ్లగూడ అమ్మవారి ఆలయం చౌరస్తా వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్.... కాశ్మీర్ లో పర్యాటకులపై టెర్రరిస్టులు జరిపిన మారాలకాండతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిందన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజలంతా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. టెర్రరిస్టుల ఘాతకం నేపథ్యంలో కేంద్రం ఇప్పటికే చర్యలు చేపట్టిందని చెప్పారు. ఉగ్రవాదుల అంతం కోసం భారత ప్రభుత్వం చేపట్టే చర్యలకు యావత్ దేశం మద్దతు ఇస్తుందన్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం పిరికిపందల చర్య అని బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ అభివర్ణించారు. ఉగ్రవాదులు కులం, మతం పై ఆరా తీసి మరి పర్యాటకులను కాల్చి చంపిన తీరు భారతదేశం లోని హిందువులపై జరిగిన దాడిగా భావిస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదులు ఏ రూపంలో ఉన్నా సరే వారిని తుద ముట్టించాల్సిందేనని బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, మోహన్ రెడ్డి, నరసింహ యాదవ్, బిక్షపతి, ప్రవీణ్ గౌడ్, సుదర్శన్, సతీష్ యాదవ్, బండి శ్రీధర్ యాదవ్, రాపోలు వెంకటేష్, కృష్ణ, రాధా కిషన్, నాగార్జున, సుధాకర్ రెడ్డి, బాబు, సాయి,శివ, శంకర్, మల్లారెడ్డి, రవీందర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీను, నాని, శివ, నవీన్, వేణు, భారతమ్మ, విజయ్, అనిల్, రాజు, సుధాకర్ రెడ్డి, భరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో అవగాహన సదస్సు " డీఎస్పీ హరిష్‌చంద్రారెడ్డి"





మొయినాబాద్,25(నగర నిజం): విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడకుండా బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని డీఎస్పీలు హరిష్చంద్రారెడ్డి, సుబ్బరామిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కెపల్లి రెవెన్యూ పరిధిలో గల జేబీ ఆర్ ఎడ్యూకేషన్ సోసైటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆర్కిటెక్చర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఎస్పీలు హరిష్చంద్రారెడ్డి, సుబ్బరామిరెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యా విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఇస్తుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడకుండా, మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ అమూల్యమైన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. వాటిని ప్రేరేపిస్తున్న వారి ఉచ్చులో పడకూడదని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలు అయితే తల్లిదండ్రులు ఎంతో ఆవేధనకు గురవుతారని వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో జేబీఆర్ ఎడ్యూకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అబ్యూస్ అవెర్నెస్ ప్రోగ్రామ్ విద్యార్థులకు నిర్వహించడం విద్యా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగినపల్లి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణారెడ్డి, ఆర్కిటెక్చర్ ప్రిన్సిపల్ సునీల్కుమార్, ఫార్మసీ ప్రిన్సిపల్ శర్మ, మెడికల్ కళాశాల సీఏవో మాజీ డీఎస్పీ యాదయ్య, వైస్ ప్రిన్సిపల్ అరుణ్ మూర్తి, యాంటీ ర్యాగింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్, రమేష్, యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ ప్రత్యూషా, ఎన్సీసీ కోఆర్డినేటర్ గంగారామ్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ కార్యాలయంలో చిన్నారులతో క్రికెట్ గవర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్











షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం షాద్ నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ 2025 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. క్రికెట్ కోచర్స్ రంజిత్, డేవిడ్ (మున్నా), మురళీకృష్ణ, మథిన్, శివ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేసవి శిక్షణ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం ఐదేళ్ల చిన్నారి బాలుడితో స్వయంగా ఎమ్మెల్యే శంకర్ క్రికెట్ ఆడి అతని ముచ్చట తీర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ. ప్రపంచంలో క్రికెట్ ఆటకు ఉన్నంత క్రేజ్ మరే ఆటకు ఉండదని అన్నారు. వేసవి సందర్భంగా చిన్నారులు ఎక్కడో వృధాగా తిరగకుండా ఇలాంటి శిబిరాలు సద్వినియోగం చేసుకుంటే వారిలో ఉన్న ప్రతిభ వెలిగితేసినట్టు అయితుందని తెలిపారు. షాద్ నగర్ క్రికెట్ అకాడమీ చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నాన్ని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. క్రికెట్ కోచ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఈ శిబిరాల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే శంకర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం క్రికెట్ కోచ్ రంజిత్ ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్, ఆగ్గనూర్ బస్వాం అప్ప, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివెంద్రం పల్లి రాజు, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,ఇబ్రహీం, కేకే కృష్ణ, సోలి పూర్ శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ , జాంగారి రవి ,ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ఖాబిర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరాక్ ఖాన్, గోపాల్ నాయక్ , నడీకూడ యాదగిరి యాదవ్, రాయ్కల్ శ్రీనివాస్, వెంకట్ నర్సింహ రెడ్డి, టీజీ శ్రీనివాస్,మాణిక్యం, మంగ అశోక్,కుమార్ స్వామి,అన్వర్, నర్సింహులు, సీతారాం, సింగారం దర్శన్, సాజిద్ ,బండిశ్రీనివాస్, దిలీప్ కుమార్,అర్జున్ లక్ష్మ న్, పద్మరం వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్,మార్గం రాజేష్ కుమార్, గంగనమోని సత్యయ్య, సాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ముల్ నర్వ గ్రామంలో ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం కొత్తూరు మండలం జేపీ దర్గా ఇన్ముల్ నర్వ గ్రామం లో ముస్లిం లు పహాల్గం ఉగ్ర దాడీ కి నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు, శుక్రవారం నమాజ్ అనంతరం గ్రామం లో ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదాన్ని పెంచి పోసిస్తున్న పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదలు చేసారు అనంతరం పాకిస్తాన్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేసారు, ఎప్పటికైనా పాకిస్తాన్ తన వక్రబుద్ధి ని మార్చుకోవాలని, భారతీయుల జోలికి వస్తే పాకిస్తాన్ ను నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు ముస్లింలు. భారీ ఎత్తున పాల్గొని ర్యాలీని విజయోత్సవం నిర్వహించారు.

# పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం వెంకమ్మగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగరనిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్ పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# భూ భారతి దేశానికే రోల్ మోడల్ ఎమ్మెల్యే

- రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం
- అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు
- హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో భూభారతి అవగాహన సదస్సులో . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే పాల్గొన్నారు.



మెదక్ బ్యూరో /నగర నిజం, 25 ఏప్రిల్ 2025ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు.భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలి

- జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- దళారులకు ధాన్యం విక్రయించవద్దు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కన్స్యూమర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై
- జాయింట్ సెక్రెటరీ ప్రియాంక



మెదక్ బ్యూరో /నగర నిజం,: 25 ఏప్రిల్ 2025మెదక్ మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో కోమటూరు, రాజ్ పల్లి, బాలానగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్షరైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కన్స్యూమర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై జాయింట్ సెక్రెటరీ ప్రియాంక ఆల తెలిపారు.శుక్రవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కోమటూరు, రాజ్ పల్లి, బాలనగర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్డిఓ,సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్షించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆదేశాల అనుసరిస్తూ సివిల్ సప్లై యంత్రాంగం మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు.కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటులి చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ మిషన్స్ ,ప్యాడి క్లీనర్స్, మార్చరైజర్ రైజర్స్, టార్పోలిన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, . ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలనిసివిల్ సప్లై అధికారులు ఆదేశించారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారుక్షేత్రస్థాయిలో చిన్నచిన్న లోటుపాట్లను సవరించుకొని కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ. మేనేజర్ జగదీష్, డిసిఒ కరుణాకర్, సంబంధిత వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేడు కొత్తూరు, నందిగామ మండల కేంద్రంలో భూ భారతి పై అవగాహన సదస్సు



షాద్ నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ దగ్గర ప్యాలెస్ కన్వెన్షన్ హాల్లో ఆవరణ లో భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో లో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొంటున్నట్లు నందిగామ మండల తాసిల్దార్ రాజేశ్వర్, తెలిపారు. కావున మండల ప్రజాప్రతిదులు, నాయకులు, రైతులు పాల్గొని విజయంతం చేయాలి అని కోరారు..కొత్తూరు మండల కేంద్రంలో మున్సిపల్ ఆఫీస్ ఆవరణ లో భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో లో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొంటున్నట్లు కొత్తూరు మండల తాసిల్దార్ రవీందర్ రెడ్డి తెలిపారు. కావున మండల ప్రజాప్రతిదులు, నాయకులు, రైతులు పాల్గొని విజయంతం చేయాలి అని కోరారు..

# ఈ నెల 27న ఛలో వరంగల్ సభకు భారీగా తరలివెళదాం



షాద్నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ షాద్నగర్ నియోజకవర్గం ఆరు మండలాల గ్రామాల్లో ఈ నెల 27న ఉదయానే గులాంబీ జెండాలు ఎగరవేసి వరంగల్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలందరం కలిసి తరలివెళదామని షాద్నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి ఉదయానే గులాబీ జెండాలు ఎగరవేయాలన్నారు. జెండాలు ఎగరవేసిన తదుపరి వరంగల్లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచేది ఎప్పటికి బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా కేసిఆర్యా అని అన్నారు. ఇందుకు వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు తరలిరావాలని కోరారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మరియు గ్రామ అధ్యక్షులు గ్రామాల్లో అధ్యక్షులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కలుపుకోని అందరూ సభకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 25 నగర నిజం : నేటి నుంచి హైదరాబాద్ లోని హెచ్.సి.సి. లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరు అయ్యారు. దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరు కానున్నారు.రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, మేధో నాయకత్వంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ సదస్సు కీలకం కానున్నది. రాష్ట్రంలో దేశవిదేశీ పెట్టుబడులను పెంచడం, రాష్ట్రాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడం,సాంకేతిక ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం తదితర సదస్సులో భాగంగా ఉన్నాయి. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రంలోని వనరులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించారు. ఈ సదస్సులోతెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్,మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో టెర్రరిస్టుల పిరికిపంద చర్య

## - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్-



- టెర్రరిస్టులకు గుణపాఠం తప్పదన్న నరేందర్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి):భూతల స్వర్గం కాశ్మీర్ లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు సృష్టించిన మనమేధం పిరికిపందల చర్య అని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ విమర్శించారు. అమాయకుల ఉసురు తీసిన టెర్రరిస్టులకు భారత ప్రభుత్వం తగిన శాస్తి చేస్తుందన్నారు. కాశ్మీర్ లోని పెహల్గావ్ లో భారతదేశంతో పాటు నేపాల్ కు చెందిన దాదాపు 27 మంది టూరిస్టుల పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు నరమేధం సృష్టించడం క్షమించాలని నేరం అన్నారు. అమాయకుల ప్రాణాలు తీసిన టెర్రరిస్టుల ను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదుల అంతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడి తో కులాలు మతాలు అన్నింటికీ మించి రాజకీయాలకు అతీతంగా యావత్ భారతీయులు ఏకమవుతున్నారని జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. టెర్రరిస్టుల దాడిలో 27 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అన్న ఆయన.... మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ప్రపంచ దేశాలతో పోటీపడుతూ శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న భారత్ ను చూసి ఓర్వలేకనే పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత్ పైకి ఉసిగొల్పుతోందని నరేందర్ మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# తాండూర్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవం విద్యార్థులతో ర్యాలీ




నగర నిజం తాండూరు ప్రతినిధి ఏప్రిల్ 25:దోమల నివారణ చేయాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమవుతుందని తాండూరు డిప్యూటీ డీఎం అండ్ హెచి డా.రవీంద్ర యాదవ్ అన్నారు.శుక్రవారం రోజు తాండూరులో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సూపర్ వైజర్ సుదర్శన్, ఎస్ఓ ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత - మలేరియా నివారణకు మార్గం అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన డా. రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, పైలేరియా(బోధకాలు) తదితర వ్యాధులు సంక్రమిస్తాయని వాటి నుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతోనే దోమల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంబిక, రోజ్ మెర్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఘటనపై శంషాబాద్‌లో మైనార్టీల నిరసన ప్రదర్శన

- ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీ
- నిరసన ప్రదర్శనలో పాల్గొన్న నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, మహమ్మద్ జహంగీర్ ఖాన్, రఫీ ఖాద్రీ, మహమ్మద్ నజీరుద్దీన్, అజారుద్దీన్, తాజ్ బాబా






రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ లో తీవ్రవాదుల మారణకాండతో యావత్ దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముస్లిం మైనార్టీ సోదరులు గల మెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో శుక్రవారం నాడు భారీ నిరసన ప్రదర్శన చేపట్టిన ముస్లిం మైనార్టీ జేఏసీ నేతలు... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి మొదలైన మైనార్టీ సోదరుల నిరసన ప్రదర్శన శంషాబాద్ పురవీధుల గుండా కొనసాగింది. జాతీయ పతాకాలను చేతిలో పట్టుకొని పాకిస్తాన్ తో పాటు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, మహమ్మద్ జహంగీర్ ఖాన్ (మాజీ కౌన్సిలర్), మాజీ ఎంపిటిసి రఫీ ఖాద్రీ, తాజ్ బాబా (మాజీ కౌన్సిలర్), మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ నజీరుద్దీన్ తదితర నేతలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కాశ్మీర్ లోని పెహల్గావ్ లో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, మహమ్మద్ జహంగీర్ ఖాన్, రఫీ ఖాద్రీ, మహమ్మద్ అజారుద్దీన్, తాజ్ బాబా.... కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన మారణకాండను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సరే క్షమించరాదన్నారు.

# 12 కాలనీల అసోసియేషన్ సభ్యుల కొవ్వొత్తుల ర్యాలీ

- పాకిస్తాన్ జెండా ను చెప్పులతో కొడుతూ,కాల్చి వేశారు కాలనీ వాసులు




బడంగ్పేట్ ఏప్రిల్ 25 నగర నిజంరంగా రెడ్డి జిల్లా:-జమ్ము కాశ్మీర్ పహాల్గాం లో పర్యాటకుల పై ఉగ్రవాదు లు జరిపిన దాడిని ఖండిస్తూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ 12 కాలనీ అసోసియేషన్ సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.పాకిస్తాన్ జెండాను చెప్పులతో కొడుతూ కాల్చివేశారు కాలనీ వాసులు.పర్యాటకు పై దాడి అత్యంత బాధాకరమని కాలనీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.హిందువులంతా ఐక్యంగా ఉండాలని ఇకనైనా మేలుకోకుంటే హిందువుల పరిస్థితి గోరంగా ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాలకు హిందూ ధర్మం, నేర్పించవలసిన అవసరం ప్రతి వ్యక్తి పై ఉందని అన్నారు. ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారికి బతికి ఉండే అర్హత లేదని మండిపడ్డారు. భారతదేశం లో ఉంటూ ఉగ్రవాదులకు మద్దతు తెలుపుతున్నవారు ఇక్కడ ఉండే అర్హత లేదని మండిపడ్డారు.ఉగ్రవాదులు చర్యలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.భవిష్యత్ లో ఉగ్రవాదులు భారతదేశం పై దాడు చేయాలంటే ఓనికి పోయేలా ప్రతి చర్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి డి ఎల్ కాలనీ పెట్టు నరేందర్ రమేష్ సింగ్ నాగరాజ్ గిరి సాయి నగర్ కాలనీ వాసులు గిరి ప్రేమ్ కుమార్ రావు విజయ యాదవ్ శివకుమార్ పద్మావతి కాలనీవాసులు కుమార్ సత్యనారాయణ చారి మల్లికార్జున నగర్ కాలనీవాసులు శశిధర్ రావు ఆనంద్ లోకాయుక్త కాలనీ డి భాస్కర్ గౌడ్ సాయి నగర్ ఫేస్ టు యశ్వంత్ తలవాడి గాయత్రిల్స్ శ్రీకాంత్ గౌడ్ శ్రీనివాస్ ఇరువేంటి తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- సింహగర్జన తరహాలో.. వరంగల్ రజతోత్సవ సభ
- పట్నం నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలి
- దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఈ నెల 27న వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చూడాలి.. ఆయన మాట వినాలన్న ఆత్రుతతో ప్రజలంతా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడతారన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల గులాబీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని పేర్కొన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. కేసిఆర్ ప్రసంగం వినేందుకు యావత్ దేశం ఎదురుచూస్తోందని అన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే హామీలను తొంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక అయిపోయిందని, మూడున్నరేండ్ల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృధి మాత్రమే కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గులాబీ సైన్యమంతా ఓరుగల్లుకు దండు కట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలతో పాటు రైతులు, యువత, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలంతా మళ్ళీ కేసిఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివెల్లి గులాబీ పండుగను విజయవంతం చేద్దామని వారు పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని తూట్లు పోడవడానికి కొన్ని పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, దేశ ప్రజలంతా ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాత్మా గాంధీ, అంబేద్కర్ యొక్క చిత్రపటాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాష్ట్ర సేవాధల్ నాయకులు మంకాల దాసు, టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లిక్కి వెంకట్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, శ్యామల, శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ నాయకులు యశ్వంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి
- ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాయపోల్ తాజా మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : పహల్గాం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని రాయపోల్ తాజా మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం అని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని వారు డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని పేర్కొన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి, ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.